# కేంద్ర ప్రభుత్వపు స్కిల్ ఇండియా కార్యక్రమానికి మద్దతు

## ● ప్రతి ఏటా 400 మంది ప్లంబర్లకు శిక్షణ

**విశాఖఎడ్యుకేషన్, ఏప్రిల్18(కెఎన్ఎన్):** కేంద్ర ప్రభుత్వపు స్కిల్ ఇండియా కార్యక్రమానికి మద్దతు ను జాగ్వల్ గ్రూప్ పలికింది. ప్రతి ఏడాది 400 మంది ప్లంబర్లకు శిక్షణ ఇచ్చేందుకు విజయవాడ లో ఉన్న డాక్టర్ ఎ.పిజె.అబ్దుల్‌కలాం స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంతోపాటు ముప్పై పైచిలుగు దేశాలలో స్నానాల గదిలోని ఉపకరణాలు తయారీలో అగ్రగామిగా కొనసాగుతున్న జాగ్వాల్ గ్రూప్ ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్కిల్ ఇండియా కార్యక్రమానికి అనుగుణంగా కుదుర్చుకున్న భాగస్వామ్యంలో భాగంగా కార్మికులకు శిక్షణ నైపుణ్యాభివృద్ధి, సాధికారితను కల్పించేందుకు దృష్టిసారించనున్నారు. ఈసందర్భంగా జాగ్వార్ గ్రూప్ ప్రమోటర్ డైరెక్టర్ రాజేష్ మెహ్రా మాట్లాడుతూ డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం స్కిల్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ లో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మాకుసంతోషంగా ఉందిని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినకార్యక్రమాల్లోస్కిల్‌డెవలప్‌మెంట్‌అనేది కీలక ప్రాధాన్యతకలిగి ఉందన్నారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు జాగ్వార్ గ్రూప్ వంద మంది ప్లంబర్ల బృందానికి మూడు నెలలు పాటు శిక్షణ ఇవ్వనుందన్నారు. అనంతరం వీరికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.